ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఎల్ వోసీ అందజేత

గజ్వేల్, ఫిబ్రవరి 8: మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన కలకొండ దాస్ కూతురు శరణ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నది. వైద్య ఖర్చులు అధికంగా అవుతాయని వైద్యులు తెలుపడంతో ఈ విషయాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి శరణ్య వైద్యం కోసం ఎల్‌వోసీ మంజూరు చేయించగా గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు వెంకటేశం, అక్బర్, సాయిబాబా, కుమార్, ఉన్నారు.

హరీశ్‌రావును విమర్శిస్తే సహించం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 8: మైనంపల్లి హన్మంతరావు.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును విమర్శించే ముందు తన స్థాయిని గుర్తు చేసుకోవాలని మాజీ సర్పంచ్‌లు తుమ్మల బాల్‌రాజు, కాలేరు శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ అన్నారు. గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేటలో మైనంపల్లి చేసిన హంగామాతో కాంగ్రెస్ పార్టీ నాయకులే ఆయన చేసిన తీరును విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. మైనంపల్లి హన్మంతరావు నీవు ఏ కుయుక్తులు చేసిన సిద్దిపేట ప్రజలు చైతన్య వంతులు ఇక్కడా నీ పప్పులు ఏమి ఉడుకవని సూచించారు. నిత్యం ప్రజల కొరకు పని చేసే మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పై పనికి రాని మాటలు మాట్లాడితే ఇక్కడి ప్రజలు సహించరని హెచ్చరించారు.

పంటల బీమా పథకం అమలు చేయాలి

మాట్లాడుతున్న రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి

సిద్దిపేట కమాన్, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంటల బీమా పథకం అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రామలింగారెడ్డి కోరారు. గురువారం సిద్దిపేటలోని రైతుబజారులో రైతు రక్షణ సమితి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంటల బీమా చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. బీమా పథకానికి ప్రభుత్వమే పూర్తి ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పన్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, కొలను పాక భూపతిరెడ్డి, మోత్కు లక్ష్మయ్య, యాదవ్‌రావు, పాతూరి వెంకట్‌రెడ్డి, నక్కల చంద్రారెడ్డి, ముత్యాల దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం

జగదేవ్‌పూర్ : బీమా చెక్కు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 8: ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన రాగుల కిష్టయ్య కొద్దిరోజుల క్రితం నీటిగుంతలో పడి మృతి చెందాడు. అతడికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండటంతో పార్టీ తరపున వచ్చిన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌దేనన్నారు. కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష అని, వారికి అండగా నిలిచేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 325 కుటుంబాలకు రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కులు కేసీఆర్, హరీశ్‌రావుల సహకారంతో అందించినట్లు తెలిపారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చినా పార్టీ ఆదుకుంటుందన్నారు. ఇప్పటికైనా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ బాలేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గుండారంగారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ కవిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, నాయకులు యాదవరెడ్డి, కరుణాకర్, మల్లేశ్, భూమయ్య, చంద్రశేఖర్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్‌కు పట్టుకొమ్మలు..

మర్కూక్, ఫిబ్రవరి 8: కార్యకర్తలే బీఆర్ఎస్‌కు పట్టుకొమ్మలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద కిష్టయ్య కొద్ది రోజులక్రితం మృతి చెందాడు. అతడికి పార్టీ సభ్యత్వం ఉన్నందున ప్రమాద బీమా కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును కిష్టయ్య భార్య ప్రమీలకు ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, నాచారం ఆలయ మాజీ చైర్మన్ హరిపంతులుతో కలిసి అందచేశారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ..

గజ్వేల్, ఫిబ్రవరి 8: గజ్వేల్ పట్టణానికి చెందిన మార్కండేయ కుమారుడు దావత్ నరేశ్(40) గుండెపోటుతో గురువారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి గజ్వేల్ మార్చురీ వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

'గృహజ్యోతి'కి సంప్రదించాలి

చేర్యాల, ఫిబ్రవరి 8: గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిపొందేందుకు విద్యుత్ వినియోగదారులు ట్రాన్స్‌కో కార్యాలయంలో సంప్రదించాలని ట్రాన్స్‌కో టౌన్ ఏఈ తస్రీబ్ కోరారు. గురువారం లబ్ధిదారులు తెల్లరేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వ్యాలిడిటీగా ఉంటేనే గృహజ్యోతి పథకానికి అర్హులవుతారన్నారు. సమస్యలుంటే పట్టణ ప్రజలు ట్రాన్స్‌కో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

రేపటి నుంచి నవరాత్రోత్సవాలు

చేర్యాల, ఫిబ్రవరి 8: మండలంలోని చుంచనకోట భువనేశ్వరీ మాత ఆలయంలో రేపటినుంచి 21వ తేదీ వరకు శ్రీదేవీ శైశిర మాఘ నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా శనివారం చేర్యాలలోని లక్ష్మీగణపతి ఆంజనేయ స్వామి ఆలయం నుంచి చుంచనకోట అమ్మవారి ఆలయం వరకు భక్తులు పాదయాత్ర నిర్వహించనున్నారు. 10న పుర్ణాభిషేకం, మహాపూజ, కలశస్థాపన, 14న లలితాపంచమి, ఇలా 21వ తేదీ వరకు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రోజూ దేవీభాగవత పారాయణం, చండీ పారాయణం, దేవీ భాగవత పురాణం, రాత్రి చక్రి భజనలు, హారతి, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

రామరాజుకు ఆహ్వానం

గజ్వేల్, ఫిబ్రవరి 8: భద్రాచలంలో శ్రీరాముడి కల్యాణానికి గోటితో ఒలిచిన తలంబ్రాలను వినియోగిస్తారు. గోటితో తలంబ్రాలను ఒలిచేందుకు భద్రాచలం ఆలయ నిర్వాహకులు పలు ధార్మిక సంస్థలను ఎంపిక చేస్తారు. అందులోభాగంగా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు రామరాజుకు ఆహ్వానం పంపారు. గతేడాది తలంబ్రాలను గోటితో ఒలిచేందుకు రామరాజుకు ఆహ్వానం లభించింది. ఈసారి కూడా ఆహ్వానం రావడం సంతోషంగా ఉందని రామరాజు అన్నారు.

తుది ఓటరు జాబితా విడుదల

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 8: జిల్లా తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. మొత్తం 9,61,361 మంది ఓటర్లు ఉండగా.. మహిళా ఓటర్లు 4,89,663 మంది, పురుష ఓటర్లు 4,71,616 మంది, ఇతరులు 82 మంది ఉన్నారు. హుస్నాబాద్(32) నియోజకవర్గంలో 2,46,162 మంది ఓటర్లు ఉండగా మహిళలు 1,25,076 మంది, పురుషులు 1,21,081 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు. సిద్దిపేట(33) నియోజకవర్గంలో 2,36,474 మంది ఓటర్లు ఉండగా.. మహిళలు 1,20,364 మంది, పురుషులు 1,16,039 మంది, ఇతరులు 71 మంది ఉన్నారు. దుబ్బాక(41) నియోజకవర్గంలో మొత్తం 1,99,236 మంది ఓటర్లు ఉండగా.. మహిళలు 1,02,369 మంది, పురుషులు 96,866, ఇతరులు ఒకరు ఉన్నారు. గజ్వేల్(42) నియోజకవర్గంలో మొత్తం 2,79,489 మంది ఓటర్లు ఉండగా.. మహిళలు 1,41,854 మంది, పురుషులు 1,37,630 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు. జిల్లాలో 27 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు, 452 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

దుబ్బాక, ఫిబ్రవరి 8: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని దుబ్బాక పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని తిమ్మాపూర్ బుడగ జంగాల కాలనీలో గురువారం రెండు వాహనాల్లో తరలిస్తున్న సుమారు 36 క్వింటాళ్ల బియ్యాన్ని సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్లు పస్తం వెంకటేశ్, మోతె శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి

తొగుట, ఫిబ్రవరి 8 : ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రొటోకాల్ ఉల్లంఘిస్తూ ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆరోపించారు. తొగుటలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. మల్లన్నసాగర్ నుంచి దుబ్బాక కాల్వకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు లేకుండానే ఇన్‌చార్జి మంత్రి నీటిని విడుదల చేసి ప్రొటోకాల్ ఉల్లంఘించారన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి హయాంలో మంజూరైన పలు అభివృద్ధి పనులను రద్దు చేసి, వాటినే కొత్తగా మంజూరు చేసి కొబ్బరికాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఏ హోదాలో కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారని ప్రశ్నించారు. ప్రొటోకాల్ ఉల్లఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సబ్యుడు ఎండీ కలీమొద్దీన్, ఎంపీటీసీ వేల్పుల స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మాదాసు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నరు.

మూడు నెలల జీతాలు చెల్లించాలి

గజ్వేల్ దవాఖాన ఎదుట ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

గజ్వేల్ దవాఖాన ఎదుట ఆందోళన చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

గజ్వేల్, ఫిబ్రవరి 8 : పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గురువారం గజ్వేల్ దవాఖాన సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టారు. దవాఖానలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పేషెంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, నెలల తరబడి కట్టని పీఎఫ్, ఈఎస్ఐని వెంటనే చెల్లించి న్యా యం చేయాలన్నారు. మూడు నెలలుగా జీతా లు రాకపోవడంతో కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి, రాజు, పద్మ, స్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి..

సంగుమూరు, ఫిబ్రవరి 8: వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లించాలని ఓట్ సోర్సింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోల సతీశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సామాజిక దవాఖానలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని నిరసన తెలుపుతూ డాక్టర్ శివకుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో నిత్యావసర సరుకులు కొనలేని స్థితిలో ఉన్నామన్నారు. తక్షణమే తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

పుల్లూరు బండ జాతరకు వేళాయె

నేటి నుంచి మూడు రోజులపాటు లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

లక్ష్మీనరసింహస్వామి

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 8: పుల్లూరు బండ లక్ష్మీనరసింహ స్వామి జాతర నేటి నుంచి ప్రారంభంకానున్నది. భక్తుల కొంగు బంగారంగా నరసింహుడి క్షేత్రం విలసిల్లుతున్నది. బండపై కొలువైన లక్ష్మీ నరసింహస్వామి, లక్ష్మీసమేత వేంకటేశ్వర స్వామి జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాఘమాసలో ఏటా వైభవంగా నిర్వహిస్తున్నారు. 9, 10, 11 తేదీల్లో జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట రంగాచార్యులు తెలిపారు. జిల్లాల్లోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కావడం.. ఇక్కడి బండపై స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామి వెలిశాడని ప్రతీతి.

భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి

జాతరకు వచ్చే భక్తులకోసం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. దర్శనాల కోసం భారీ క్యూ లైన్‌లు ఏర్పాటు చేశారు. వివిధ శాఖల అధికారులు, పుల్లూరు గ్రామ పెద్దలు తాగునీరు, నిరంతర విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. భక్తులు పున్యస్నానాలు చేసేందుకు బండపై గుండాన్ని సిద్ధం చేశారు.

అప్రమత్తంగా ఉండాలి

హుస్నాబాద్, ఫిబ్రవరి 8: అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీటీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు హాజరై మాట్లాడారు. పాఠశాలు, కళాశాలల్లో ఎవరైనా ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో ఏఎస్ఐ మణెమ్మ, హెచ్ఎం వాసుదేవరెడ్డి, షీటీమ్ సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

గజ్వేల్, ఫిబ్రవరి 8: ప్రజ్ఞాపూర్‌లో ఇసుక అక్రమ రవాణాపై టాస్క్‌ఫోర్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా లారీ నుంచి ఇసుకను డంపు చేస్తుండగా పట్టుకొని గజ్వేల్ పోలీసులకు అప్పగించారు. సాయంత్రం సమయంలో ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై టీఎస్ 36 టీఏ 4536 లారీలో ఇసుకను తరలించి డంపు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 8 : మద్యం తాగి వాహనాలను నడిపిన మందుబాబులకు సిద్దిపేట న్యాయస్థానం జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చింది. ఈ మేరకు సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ.. పట్టణంలోని నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తాలో, రాజీవ్ రహదారిపై సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న పది మందిని పట్టుకున్నామని తెలిపారు. పట్టుబడిన వాహదారులను న్యాయమూర్తి శ్రావణి ఎదుట హాజరు పర్చగా విచారణ జరిపిన న్యాయమూర్తి మందుబాబులకు రూ.11 వేల జరిమానా విధించారు.

ప్రజాపాలన దరఖాస్తుల రీ సర్వే!

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 8: అభయ హస్తం కోసం ప్రజాపాలనలో చేసిన దరఖాస్తుల్లో ఎఫ్ఎస్‌సీ, గ్యాస్ వినియోగదారుడి నంబర్ వేయని కారణంగా దరఖాస్తులపై మరోసారి సర్వే నిర్వహిస్తున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ఇరవై వార్డుల్లో 6,919 మంది వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎఫ్ఎస్‌సీ, గ్యాస్ వినియోగదారుడి నంబర్ వేయలేదనే కారణంతో 2,307 మంది జాబితాను అధికారులు తిప్పి పంపారు. ఈ మేరకు దరఖాస్తుదారుల వివరాలతో కూడిన జాబితా తిరిగి హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయానికి చేరింది. ఆయా దరఖాస్తుదారులకు చెందిన ఫుడ్ సెక్యూరిటీ కార్డు నంబర్‌తోపాటు గ్యాస్ వినియోగదారుడి నంబర్‌ను సేకరించి ఆన్‌లైన్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. దీంతో రేషన్ కార్డు, గ్యాస్ వినియోగదారుల నంబర్ల కోసం వార్డు అధికారులు శుక్రవారం నుంచి ఇంటింటా తిరుగుతూ సమాచారం సేకరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు తిప్పి పంపిన జాబితాతోపాటు ప్రజలు చేసుకున్న దరఖాస్తుల్లో నిజంగా వివరాలు లేవా అనేవి షయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వరూపారాణి తదితరులు

చేర్యాల, ఫిబ్రవరి 8: మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బురాన్‌మియా తోటలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద రూ.5లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగోలు చంటితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద భక్తులకు వసతి కల్పించేందుకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అమ్మవార్లను భక్తులు దర్శించుకొని తరించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, టౌన్ సెక్రటరీ తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

వంద రోజుల పని కల్పించాలి

గజ్వేల్, ఫిబ్రవరి 8: ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రతి కూలీ కుటుంబానికి వంద రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లోని కార్యాయలంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్‌కు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రకారం వంద రోజుల పని కల్పించి, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. చేసిన పనికి 15రోజుల్లో వేతనాలు ఇవ్వాల్సి ఉన్నా ఆలస్యం అవుతున్నదన్నారు. రాష్ట్రంలో 52.9 లక్షల కుటుంబాలకు జాబ్‌కార్డులున్నా ఈ ఆర్థిక సంవత్సరంలో 35,630 కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పని కల్పించారన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, కవిత ఉన్నారు.

చీకోడులో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

పారిశుధ్యం, పచ్చదనంతోనే ఆరోగ్యం

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

దుబ్బాక, ఫిబ్రవరి 8: పారిశుధ్యం, పచ్చదనంతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. గురువారం దుబ్బాక మండలం చీకోడులో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. డ్రైనేజీలు, నర్సరీలు, వైకుంఠధామాలను పరిశీలించారు. తాగునీటి సరఫరా తోపాటు ఓహెచ్‌ఆర్ ట్యాంకులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో డీపీవో దేవకీదేవి, డీఎల్పీ మల్లికార్జున, ఎంపీడీవో భాస్కరశర్మ, ఎంపీవో నరేందర్, పంచాయతీ కార్యదర్శి శిరీష పాల్గొన్నారు.

ఓటరు ముసాయిదా అందజేత..

నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రచురణకు సంబంధించిన ముసాయిదాను రాజకీయ పార్టీలకు అదనపు కలెక్టర్, ఓటరు నమోదు నియోజకవర్గ అధికారి గరిమా అగర్వాల్ అందజేశారు. గురువారం దుబ్బాక ఐవోసీ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 199,336 ఉండగా, 96,866 మంది పురుషులు, 1,02,370 మంది మహిళా ఓటర్లున్నారని వివరించారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

రాయపోల్, ఫిబ్రవరి 8: పరిసరాల పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా డీఆర్‌డీఏ పీడీ, నియోజకవర్గ ఇన్‌చార్జి జయదేవ్ అన్నారు. ప్రభుత్వ అదేశాల మేరకు ఈ నెల 7నుంచి ఫిబ్రవరి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ఉంటాయని, ఇందులో భాగంగా గురువారం ఆయన రాయపోల్ మండల కేంద్రంలో పర్యటించి ప్రధాన వీధులను పరిశీలించారు. ఆయనవెంట ఏపీడీ బాల్‌రాజ్, ఎంపీడీవో మున్న య్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధే లక్ష్యం

తొగుట, ఫిబ్రవరి 8 : మండల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎంపీపీ లతా నరేందర్‌రెడ్డి దుబ్బక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఎల్‌బంజెరుపల్లి, లింగాపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, వెంకట్రావుపేట గ్రామాల్లో ఎస్సీ కమిటీ హాల్, మహిళా భవన్, సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వామి, తిరుపతి, గంట రవీందర్, నరసింహులు పాల్గొన్నారు

వినతిపత్రం అందజేస్తున్న దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు

పింఛన్ చెల్లించాలి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 8: ప్రతినెలా రావాల్సిన ఆసరా పింఛన్ ఇంకా రాలేదని.. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పింఛన్ సకాలంలో అందించడంతోపాటు పెంచిన పింఛన్ మొత్తాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. దివ్యాంగులకు పూచీకత్తు లేకుండా రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం దివ్యాంగులకూ కల్పించాలన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, సంపత్, యాదగిరి, నారాయణ పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు ప్రత్యేక బందోబస్తు

హుస్నాబాద్, ఫిబ్రవరి 8: హుస్నాబాద్ పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో దొంగతనాల నివారణకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని ఏసీపీ సతీశ్ వాసాల అన్నారు. గురువారం హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయంలో జరిగిన నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల హుస్నాబాద్ పట్టణంతోపాటు పలు మండలాల్లో వరుస దొంగతనాలు జరుగుతున్నందున పోలీస